# ISC SEMESTER 2 EXAMINATION
# SPECIMEN QUESTION PAPER
# TELUGU

---

***Maximum Marks: 40***

***Time allowed: One and a half hour***

*Candidates are allowed an additional* ***10 minutes*** *for* ***only*** *reading the paper.*

*They must* ***Not*** *start writing during this time.*

---

*Answer* ***Questions 1 and 2 in Section A*** *and* ***three*** *questions from* ***Section B*** *on* ***any three*** *out of the four prescribed textbooks.*

*The intended marks for questions or parts of questions are given in brackets. [ ]*

---

## SECTION A
## LANGUAGE - 19 MARKS

**Question 1** **[12]**

**Write a composition in approximately 300-350 words in Telugu on any *one* of the topics given below.**

**క్రింద ఇవ్వబడిన ఏదైనా ఒక అంశంపై తెలుగులో సుమారు 300-350 పదాలలో కూర్పును వ్రాయండి.**

(i) "చినిగిన చొక్కా అయినా వేసుకోగాని, మంచి మిత్రుని పొందడానికి ప్రయత్నించు."అన్నారొక మహానుభావుడు. నీకు నచ్చిన, నిన్ను ప్రేరేపించిన, నిన్ను నిన్నుగా ప్రేమించిన ఒక మంచి మిత్రుని గురించి వివరిస్తూ ఒక చక్కటి వ్యాసము వ్రాయుము.

(ii) గడిచి పోయిన సమయం తిరిగి రాదు. ఎంత ప్రయత్నించినా దానిని మనం తిరిగి పొందలేము . కాబట్టి సమయం విలువను తెలిసికొని దానిని ఎలా సద్వినియోగ పరచ దలఁచు కొన్నావో తెలియ జేస్తూ ఒక వివరణాత్మక వ్యాసము వ్రాయుము.

(iii) " మెరిసిదంతా బంగారం కాదు." పై సామెతను ఆధారంగా చేసికొని కథ తో కూడిన వ్యాసము వ్రాయుము.

(iv) ప్లాస్టిక్ నిషేధం యొక్క ఆవశ్యకతను తెలియ జేసి , పర్యావరణ పరిరక్షణ లో నీవెలా భాగస్వామివి కాదలచావో తెలియజేస్తూ వ్యాసము వ్రాయుము.

(v) సమాజం అంటే ఏమిటో వివరింపుము. ప్రస్తుత సమాజంలో ఉన్న లోటుపాట్ల గురించి చర్చించి వాటిని నివారించడం లో ఒక పౌరునిగా నీ బాధ్యత ఏమిటన్న విషయాన్ని విశదీకరిస్తూ ఒక చక్కటి వ్యాసము వ్రాయుము.

(vi) క్రింద ఇవ్వబడిన విషయములలో ఏదైనా ఒక దానిని ఎన్నుకొని మౌలికాంశములతో కూడిన కథ ను వ్రాయుము.

(a) మహిళా సాధికారత

(b) నాకే గనుక ఆ విషయం ముందే తెలిసి ఉంటే......అను వాక్యం తో అంతమగు ఒక కథను వ్రాయుము.

**Question 2**

**Do as directed.**

**నిర్దేశించిన విధంగా సమాధానమివ్వండి.**

(i) క్రింద ఇవ్వబడిన జాతీయానికి అర్ధం వ్రాయండి. **[1]**

తాను పట్టిన కుందేటికి మూడే కాళ్ళు.

(ii) క్రింద ఇవ్వబడిన వాటిలో సరైన పదాన్ని ఎన్నుకొని ఖాళీని పూర్తి చెయ్యండి. **[1]**

రెక్కలు ముక్కలు చేసుకోవడం అంటే ____________

(a) చాల సుఖపడడం

(b) చాల కష్ట పడడం

(c) చాల ఆలోచించడం

(d) చాల నిద్ర పోవడం

(iii) క్రింద ఇవ్వబడిన జాతీయాన్ని సరైన పదంతో పూర్తి చేయండి. **[1]**

మనసుంటే ___________ ఉంటుంది .

(iv) క్రింద ఇవ్వబడిన జాతీయాన్ని ఆధారంగా చేసికొని ఒక సొంత వాక్యము వ్రాయుము. **[1]**

తల్లడిల్లి పోవు

(v) క్రింద ఇవ్వబడిన వాక్యాన్ని సరి చేసి వ్రాయండి. **[1]**

ప్రస్తుతం కలల మీద ఆశక్తి కొద్ది మందికి మాత్రమే ఉంది.

(vi) క్రింద ఇవ్వబడిన వాటిలో సరియైన వాక్యాన్ని గుర్తించి వ్రాయండి **[1]**

(a) సీత వేసుకొన్న రెండు జడలు ఎంతో అందంగా ఉంది

(b) సీత వేసుకొన్న రెండు జడ ఎంతో అందంగా ఉన్నాయి.

(c) సీత కట్టుకొన్న రెండు జడలు ఎంతో అందంగా ఉంది.

(d) సీత వేసుకొన్న రెండు జడలు ఎంతో అందంగా ఉన్నాయి.

(vii) క్రింద ఇవ్వబడిన వాటిలో సరియైన వాక్యాన్ని గుర్తించి వ్రాయండి **[1]**

(a) పేదవాని కోపం మొదటికే మోసం

(b) పేదవాని కోపం పెదవికి చేటు

(c) పేదవాని కోపం మనిషికి చేటు

(d) పేదవాని కోపం చెలిమికి చేటు

## SECTION B

## LITERATURE - 21 MARKS

*Answer **three** questions from this section on **any three** of the four prescribed textbooks.*

*నిర్దేశించిన నాలుగు పాఠ్యపుస్తకాలలో ఏదైనా మూడింటిపై ఈ విభాగం నుండి మూడు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.*

### గద్య మందారం ( Gadya Mandaram )

**Question 3**

(i) "ఆమెకు ఆయన ఒక తగలాటంగా కనబడుతుంటాడు . వేళకు అన్నం పెట్టదు. అందరికి పెట్టి తాను తిని అప్పుడాయనను పిలుస్తుంది. ఏది మిగిలితే అది వేసి పెడుతుంది. ఏది వేస్తే అది తిని ఆయన చెయ్యి కడుక్కుంటాడు.

(a) చెయ్యి కడుక్కునే వారు ఎవరు? ఆయనకు ఆమెకు మధ్య గల బంధుత్వమేమి? **[1]**

(b) పై పాఠ్య భాగాన్ని రచించిన వారెవరు? ఆయన రచించిన ప్రసిద్ధి చెందిన కథ ఏది? ఆయన వ్రాసిన ఏ నవలకు ఎటువంటి బహుమతి లభించింది? **[2]**

(c) ఎద్దు మనసులోని కష్టం ఎవరికి బాగా తెలుసు? ఎందుకు? వారిద్దరి మధ్య ఉన్న పోలికలను తెలపండి. **[4]**

**లేదా (Or)**

(ii) "పుణ్యము దారిబత్తెము వంటిది. దానిని ఎంత అభివృద్ధి పరచుకొనిన అంత మంచిది. కాబట్టి భక్తిని అలవాటు చేసికొనుము. ప్రతి దినము కొద్దిసేపైనను భగవన్నామమును జపించుము. "

(a) పై విధంగా ఎవరు ఎవరికి హితబోధ గావించెను? **[1]**

(b) పై పాఠ్య భాగ రచయత ఎవరు? ఆయన అసలు పేరేమిటి? ఆయనకున్న ప్రత్యేకమైన నేర్పు ఏది ? **[2]**

(c) రోగి నోటి నుండి 'నారాయణ నారాయణ' అని పలికింప చేయడానికి ఎవరికి ఎటువంటి ఆలోచన తట్టెను? అది సఫలీకృత మైనదా లేదా తెలుపుము. **[4]**

## పద్య మందారం ( Padya Mandaram)

**Question 4**

(i) "శరణం బని వచ్చిన భీ
కర శత్రువునయిన ప్రీతి కావఁగవలయు
గరుణా పరుల తెఱంగిది
యరవుగ సరిగావు దీనికే ధర్మంబుల్ "

(a) కరుణాపరుల గురించి ఎవరు ఎవరికి చెప్తున్నారు? **[1]**

(b) పై పద్యమును రచించిన వారు ఎవరు? ఏ శతాబ్దానికి చెందిన వారు? ఆయనకున్న బిరుదులను తెలుపుము. **[2]**

(c) సుయోధనుడు చేసినటువంటి దుష్కర్మల గురించి ఎవరు ఎవరికి ఏమని చెప్పిరి? **[4]**

**లేదా (OR)**

(ii) "వరమునఁ బుట్టితిన్ భరత వంశము జొచ్చితి నందు పాండు భూ
వరునకు కోడలైతి జన వంద్యులం బొందితి నీతి విక్రమ
స్థిరులగు పుత్రులం బడసితిన్ సహజన్ముల ప్రాపు గాంచితిన్
సరసిజనాభ యిన్నిటఁబ్రశస్తి కి నెక్కిన దాననెంతయున్."

(a) వరమున పుట్టి ప్రశస్తికెక్కిన వారు ఎవరు? వారు ఎవరికి తన మనసు లోని బాధను తెలుపుకొంటున్నారు? **[1]**

(b) పై పద్యము దేని నుంచి గ్రహింపబడినది? కవి ఎవరు? కవిత్రయము లో అతని స్థానమేమిటి? **[2]**

(c) ఆమె తన ఆవేదనను, ఆక్రోశాన్ని తెలుపుకొన్న విధమును తెలుపుము. ఆమె ఆ విధంగా కోరుకోవడాన్ని నీవు ఏ విధంగా సమర్థించ గలవు? **[4]**

## వారసత్వం (Varasatvam)

**Question 5**

(i) "శాస్త్రి భాను పరిస్థితి ఊహించు కోగలడు. ఆవిడ దుర్గాంబతో మాములుగా ఉండడానికి లేదు. ఉండకుండా ఉండడానికి లేదు. నిర్దోషి అని కోర్టు వదిలేసిన హంతకుడితో స్నేహం చేసినట్టు."

(a) ఇక్కడ దోషి అని భావింపబడేది ఎవరు? ఆమె చేసిన నేరం ఏమిటి? **[1]**

(b) శాస్త్రి ని లక్షాధికారిని చేయడానికి రామదాసుకు బ్రహ్మాండమైన ఆలోచన వచ్చి అతనితో ఏమన్నాడు? **[2]**

(c) ఉద్యోగం గురించి శాస్త్రి మనసును చుట్టుకొని ఉన్న గుబులును పోగొట్టిన ఉత్తరం లోని విషయం ఏమిటి? దానిని ఎవరు వ్రాసారు? **[4]**

**లేదా (OR)**

(ii) "అక్కడా ఇక్కడా ఉద్యోగం చెయ్యడం నీకేం గతి పట్టింది? నాలో నీకెందుకు నమ్మకం లేకుండా పోయిందో నాకర్థం కావడం లేదు. ఇంత మందిని పోషించ గల వాణ్ని నిన్ను పోషించ లేక పోయినానా?"

(a) పై మాటలు ఎవరు ఎవరితో అంటున్నారు? **[1]**

(b) శాస్త్రి మనసుకు వేదాంతం అంటక పోవడానికి ఉన్న రెండు కారణాలు ఏవి ? **[2]**

(c) 'నేను బిజినెస్ కు పనికి రాను' అన్న శాస్త్రికి రామదాసు ఇచ్చిన ఉపదేశమేమి? **[4]**

## ధర్మ విజయం ( Dharma Vijayam)

**Question 6**

(i) " దేవీ ! ఇందింకొక కుతంత్ర మున్నది. ఈ గంధర్వ రాజు పాండవ మధ్యమునకు మిత్రుడని విందుము. ఆ పాండవాధముల యెదుట మమ్మవమానించుట కీ యెత్తు నెత్తినాడు."

(a) పై మాటలు ఎవరు ఎవరితో అంటున్నారు? పాండవ మధ్యముడు అనగా ఎవరు? గంధర్వ రాజు పేరేమిటి ? **[1]**

(b) కౌరవుల వినోద విహారం వీర విహారం గా మారడానికి గల కారణం మేమి? **[2]**

(c) మాయా యుద్ధ విశారదుడగు గంధర్వ రాజు చూపిన యుద్ధ నైపుణ్య మెట్టిది? **[4]**

**లేదా (OR)**

(ii) "చెల్లీ ! ఆడుదాని యావేదన అర్థము గాని మూఢురాలిని గాను. నా కర్మమునకు నీవేమి చేయుదువు? నిన్ను మన్నించితిని. ఒక్కసారి - ఈ ఒక్కసారికి - నీ అభ్యర్థన మంగీకరించితిని."

(a) ఎవరి అభ్యర్థనను ఎవరు అంగీకరించిరి? **[1]**

(b) ఆ అభ్యర్థన ఏమిటి? ఆమెకు ఆ పరిస్థితి ఎందుకు వచ్చింది? **[2]**

(c) 'కాగల కార్యమును గంధర్వులు తీర్చిరి' అని సంతోష పడుతున్న భీమార్జునలతో ధర్మజుడు పలికిన పలుకులేవి ? ఆ మాటలను నీవు ఎంత వరకు సమర్థించ గలవు? **[4]**